సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె.సురేశ్

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

● సీనియర్ సివిల్ జడ్జి కె.సురేశ్

కోదాడటౌన్, ఫిబ్రవరి 4 : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీనియర్ సివిల్ జడ్జి కె. సురేశ్ అన్నారు. కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ గంటా నాగమణి, డాక్టర్ జూకూరి సంజన్ కుమార్‌తో కలిసి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరుచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదరక ముందే ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుందన్నారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ల గురించి వివరించారు. పురుషుల్లో ధూమపానం, మద్యపానం, పొగాకు, మత్తు పదార్థాలు వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, కేవి చలం, దొడ్డ శ్రీధర్, ఉయ్యాల నర్సయ్య, మురళి, మోష, దావీద్, మంద వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీసీలను అణగదొక్కేందుకు ప్రభుత్వం కుట్ర : వెంకటనారాయణగౌడ్

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 4 : బీసీలను అణగదొక్కేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్ మంళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 లెక్కల ప్రకారం 52శాతం ఉన్న బీసీలను 2024లో 46శాతానికి ఎలా తగ్గుతారు? ఓసీలు ఎలా పెరుగుతారని ప్రశ్నించారు. పదేళ్లలో జనాభా పెరుగుతూ వస్తుంటే బీసీ జనాభాను తగ్గించి చూపడం బీసీలను అణిచివేసే ప్రయత్నమే అని పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సి వస్తుందని సర్వే రిపోర్టును తప్పుల తడకగా ఇచ్చినట్లు చెప్పారు.

బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టం చేయాలి

● బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ ప్రజాపతి

మాట్లాడుతున్న బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ ప్రజాపతి

కోదాడటౌన్, ఫిబ్రవరి 4 : బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తమిళనాడు తరహాలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం కాకుండా చట్టం వేసి కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు నివేదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు సిరికొండ శ్రీనివాస్ ప్రజాపతి డిమాండ్ చేశారు. బీసీ కులగణన సర్వేపై పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో బీసీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం సేకరించిన కులగణన లెక్కలను ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో బీసీ, ఎస్సీ సంఘం నాయకులు బెల్లంకొండ కాశయ్య గౌడ్, మద్దుల సత్యనారాయణయాదవ్, డార్ల గోవర్ధన్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని వినతి



తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గిరిజనశక్తి నాయకులు

మఠంపల్లి, ఫిబ్రవరి 4 : సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ తాసీల్దార్ మంగా రాథోడ్‌కు మండల గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఈశ్వర్‌నాయక్ మంగళవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గిరిజన శక్తి మండల నాయకులు మాలోతు నరసింహానాయక్, బాణోతు కొండానాయక్, భూక్యా నరేశ్‌నాయక్ ఉన్నారు.

పశు సంపదను కాపాడుకోవడానికే వైద్య శిబిరాలు : ఉత్తమ్‌సింగ్

మందులను అందిస్తున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు

మఠంపల్లి, ఫిబ్రవరి 4 : అంతరించి పోతున్న పశు సంపదను కాపాడడం కోసమే పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మైహోమ్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఉత్తమ్ సింగ్ అన్నారు. మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో మేళ్లచెర్వుకు చెందిన మైహోం ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. పశువైద్యులు శ్రీనివాస్‌రెడ్డి, శైలజ, శ్రావణి, రమేశ్ నాయక్, గ్రామ పెద్దలు వెంకటనారాయణ, కృష్ణవేణి నరేశ్, సింగారపు సైదులు, రాంరెడ్డి, లింగయ్య, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పరిశ్రమ మైన్స్ జీఎం శ్రీనివాస్‌రావు, ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు వెయిటేజ్ మార్కులు కలుపాలి : సీఐటీయూ

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాఖూబ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 4 : ఇటీవల ఏఎన్ఎం పరీక్ష రాసిన సెకండ్ ఆశ వర్కర్లకు వెయిటేజ్ మార్కులను కలుపాలని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాఖూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాల్లో జనరల్ బాడీ సమావేశాన్ని మండాది ఉమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలెపల్లి బువ్వమ్మ, కడప నాగమణి, జయమ్మ, సుమ, ప్రమీల, భవాని, వెంకటమ్మ, సుజాత, అశ్విని తదితరులున్నారు.

సందేశాత్మక చిత్రాలు అవసరం : వెంకటేశ్వర్లు

టార్గెట్ లఘు చిత్రానికి క్లాప్ కొడుతున్న వెంకటేశ్వర్లు

కోదాడ రూరల్/కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 : సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై లఘు చిత్రాల దర్శకులు సందేశాత్మక చిత్ర నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని తెర సాంస్కృతిక కళామండలి అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డు సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కోదాడకు చెందిన తిరుప్ ఏర్పుల మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై నిర్మిస్తున్న టార్గెట్ షాట్ ఫిల్మ్‌కు మంగళవారం ఆయన క్లాప్ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో హీరో, హీరోయిన్ శ్రీరంగం శ్రీనివాస్, చింతా బాబు మాదిగ, పంతి తిరుపతయ్య, పులి నాగులు, మహ్మద్ రఫీక్, దొంగరి వెంకటేశ్వర్లు, దేవరకొండ రమేశ్, సంపెట వెంకట్, అంకతి రవి ఉన్నారు.

కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : అంజిబాబు

నూతనకల్, ఫిబ్రవరి 4 : కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిల్పకుంట్ల, వెంకేపల్లి గ్రామాల్లో మంగళవారం కల్లు గీత కార్మిక సంఘం సభ్యత్వం నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బత్తుల జనార్దన్, జెర్రిపోతుల కృష్ణ, వెంకన్న, మల్లయ్య, రమేశ్, అచ్చాలు, సుదర్శన్, లింగయ్య, సైదులు, వెంకటయ్య, ఉప్పులయ్య, వీరభద్రం ఉన్నారు.

అధికారులు పారదర్శకంగా పని చేయాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

దాచారం నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 4 : అధికారులు పారదర్శకంగా పని చేసి ప్రజల గుర్తింపు పొందాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది గర్భిణులకు అవగాహన పర్చి ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ మౌనికను మండుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల వివరాలను రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయకపోవడంతో అంగన్‌వాడీ సిబ్బందిపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సంఘాల్లో డబ్బు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీఎం మంజులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారి దివ్యను ఆదేశించారు. ముందస్తు ప్రణాళికతో కార్యదర్శులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాల వారీగా తాగునీటి వివరాలు ట్యాంకుల సామర్థ్యం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాచారం నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌నాయక్, తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ, ఎంపీఓ, రాజేశ్వర్, ఏపీఓ ఈశ్వర్, ఎపీఎం మంజుల, ఏఓ దివ్య, పంచాయతీరాజ్ అధికారి రాహుల్, డీఈ గోపి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూండాల అరాచకాలను ప్రతిఘటిస్తాం : రామ్ సైదులు

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, ఫిబ్రవరి 4 : అబద్ధపు ప్రచారం, అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఏడాదిన్నర కాలంలోనే వ్యతిరేకతను కూడగట్టుకొని ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అల్లర్లు సృష్టిస్తోందని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్‌సైదులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చామకూరి అంజిగౌడ్ అన్నారు. పొనుగోడు గ్రామంలో బీఆర్ఎస్ జెండా కర్రని విరగ్గొట్టిన కాంగ్రెస్ అరాచక వాదులపై కేసు నమోదు చేయాలని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తున్న కాంగ్రెస్ గూండాల అరాచకాలను ప్రతిఘటిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు.

మందకృష్ణను సన్మానిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

మందకృష్ణను కలసిన టీఎమ్మార్పీఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 4 : ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు పొందడం పట్ల టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు మంగళవారం ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ కార్యాలయంలో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్‌కుమార్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు మల్సూర్, పట్టణ అధ్యక్షుడు పిడమర్తి మధు పాల్గొన్నారు.

రామచంద్రాపురం తండా వాసికి పీహెచ్‌డీ

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న ఆంగోతు సైదా

మఠంపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని రామచంద్రాపురం తండాకు చెందిన ఆంగోతు సైదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఆధారిత ఎల్‌టీఈ అధునాత 5జీ కమ్యూనికేషన్ కోసం యాంటెనా డిజైన్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరిశోధనలో అధిక పనితీరును సమీక్షించి 5జీ నెట్‌వర్క్‌లో అనువర్తనాలను వివరించారు. ఈ అంశంపై పరిశోధనలకు గాను భగవంత్ యూనివర్సిటీ అజ్మీర్(ఇండియా) నుంచి శ్రీ వీరేంద్ర కుమార్ శర్మ మార్గదర్శకంలో పరిశోధన చేసినట్లు తెలిపారు. పీహెచ్‌డీ పట్టా అందుకోవడం పట్ల తండా, మండల వాసులు సైదానాయక్‌ను అభినందించారు.

నేరేడుచర్ల మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి మృతి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 4 : పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ కొణతం సీతారాంరెడ్డి(82) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్యానికి గురైన ఆయనను గత నెల 28న గచ్చిబౌలిలోని ఓప్రైవేటు దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. సీతారాంరెడ్డి 23 సంవత్సరాలు పాటు సర్పంచ్‌గా పని చేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, విద్యా, వ్యాపార వేత్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు విదేశాల్లో ఉండడంతో ఈనెల 6న అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిసింది.

ఏఎస్ఐగా పదోన్నతి పొందిన మల్లయ్యకు సన్మానం

మల్లయ్యను సన్మానిస్తున్న ఎస్ఐ వీరన్న

మద్దిరాల, ఫిబ్రవరి 4 : స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన మల్లయ్యను ఎస్ఐ వీరన్న మంగళవారం సన్మానించారు. పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ మల్లయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.



కోదాడ రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు మాదిగ

మాదిగల మహాప్రదర్శనను విజయవంతం చేయాలి : నాగరాజు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 4 : వర్గీకరణ సంపూర్ణంగా అమలు చేయాని ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు, వేయి గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని టీజీ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు దుడ్లెల గోపి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిమిర్యాలలో మహాప్రదర్శన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కొండ సూర్యం, పుల్లూరి ఏసోబు, సురేశ్, కొండా శైలజ, కలకొండ బాలకృష్ణ, కలకొండ ఆదినారాయణ, గంధం రంగయ్య, గుండెపంగు రమేశ్, చీమ, శ్రీనివాస్‌రావు, గంధం పాండు, ప్రశాంత్ పాల్గొన్నారు.

కోదాడటౌన్ : లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి టీజీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ సంపూర్ణ మద్దతు ప్రకటించారని సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

గరిడేపల్లి : మండల పరిధిలోని సర్వారం గ్రామంలో లక్ష డప్పులు, వేల గొంతుల పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బరిగల బజార్, వీరయ్యమాదిగ, ఒగ్గు విశాఖ మాదిగ, ఒగ్గు అబ్బురాములు, అంజయ్య, సైదులు, కృష్ణ తదితరులున్నారు.

తిరుమలగిరి : ఎమ్మార్పీఎస్ భను విజయవంతం చేయాలని తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు కందుకూరి ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం అన్నారు.

నేషనల్ కరాటే పోటీల్లో మండల వాసికి స్వర్ణం

పతకాలతో రిక్విత్‌రెడ్డి

మఠంపల్లి, ఫిబ్రవరి 4 : మండలానికి చెందిన మన్నెం కరుణాకర్‌రెడ్డి, ఉమారాణి దంపతుల కుమారుడు మన్నెం రిక్విత్‌రెడ్డి నేషనల్ కరాటే పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించాడు. ఓ ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న రిక్విత్‌రెడ్డి వరల్డ్ షోటోకాన్ కరాటే డూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ఈ పతకాలు అందుకున్నాడు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

తుంగతుర్తిలో మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

తిరుమలగిరి, ఫిబ్రవరి 4 : ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ హైదరాబాద్ వెళ్తున్న బీఆర్ఎస్ మండల మాజీ సర్పంచ్‌లను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే తమ బిల్లులను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, రవీందర్, మోహన్‌బాబు, దేవానాయక్, ఎర్ర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనియ్యకుండా మండల కేంద్రంలో మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. వారిలో మాజీ సర్పంచులు లకావత్ యాకునాయక్, గుగులోతు వీరోజీ ఉన్నారు.

గరిడేపల్లి : అసెంబ్లీ సమావేశాలు జరగుతున్న సందర్భంగా ముట్టడికి తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్న మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిలో బీఆర్ఎస్ నాయకుడు, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీంరెడ్డి శంభిరెడ్డి, మండల అధికార ప్రతినిధి రాంసైదులు, మాజీ సర్పంచ్‌లు నల్లపాటి భాస్కర్ రెడ్డి, కర్నాటి నాగిరెడ్డి, చామకూరి అంజి, అనంతు కరుణాకర్, నందిపాటి నరహరి, రామ్, మధు తదితరులున్నారు.

నులి పురుగుల నివారణకు కృషి చేయాలి

● డీఎంహెచ్‌ఓ కోటాచలం

నాగారం : సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

నాగారం, ఫిబ్రవరి 4 : పిల్లల్లో సంక్రమించే నులి, కొంకి పురుగులు, ఏలిక పాముల నివారణకు ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 10న నిర్వహించే జాతీ య నులి పురుగుల నివారణ కార్యక్రమంపై మంగళవారం ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్ష వర్ధన్, ఎంపీడీఓ మారయ్య, స్టాటికల్ ఆఫీసర్ వీరయ్య, సీహెచ్‌ఓ మాలోతు బిచ్చునాయక్, ఎంఈఓ ప్రభాకర్, ఆర్యో సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : ఫిబ్రవరి 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి వేణుగోపాల్‌నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలకు మంగళవారం శిక్షణ నిర్వహించారు. కడుపులో నులి పురుగుల గల పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతతో ఉంటారని, 1 నుంచి 19 ఏండ్ల పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని సూచించారు.

అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో మాత్రలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పద్మ, పీహెచ్ఎన్‌ఓ నూర్జహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణపై వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వందన, ఎంఈఓ శాంతయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గడ్డిపల్లి కేవీకేలో డీలర్లకు దేశీకోర్సు శిక్షణ

డీలర్లకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

గరిడేపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో సూర్యాపేట జిల్లాకు చెందిన ఫెర్టిలైజర్ డీలర్లకు దేశీ కోర్సును ఆత్మ సూర్యపేట, సమేతి మేనేజ్ హైదరాబాద్ సహకారంతో మంగళవారం ప్రారంభించినట్లు కేవీకే ఇన్‌చార్జి సీనియర్ సైంటిస్ట్ హెడ్ డి.నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి జి.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ దేశీ కోర్సు శిక్షణలో డీలర్లు నేర్చుకున్న విషయాలను రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 48వారాల పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందించి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రావీణ్యం కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఏడీఏ, దేశీ ఫెసిలేటర్ పి.శంకర్‌రావు, ఏఓ ప్రీతమ్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు సీహచ్ నరేశ్, ఏ.కిరణ్, డి.నరేశ్, డి.ఆదర్శ్, టి.మాధురి, 40మంది డీలర్లు పాల్గొన్నారు.

వరి సాగులో యాంత్రీకరణ పద్ధతులు చేపట్టాలి : కేవీకే శాస్త్రవేత్తలు

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్తలు

చివ్వెంల, ఫిబ్రవరి 4 : వరి సాగులో యాంత్రీకరణ పద్ధతులు చేపట్టాలని కేవీకే శాస్త్రవేత్తలు నరేశ్, కిరణ్ సూచించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఐసీఏఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ హైదరాబాద్, ఎస్‌బీఐ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ ప్రియాంక, డిగ్రీ అగ్రికల్చర్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి : పావనీకృపాకర్

టీబీ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గండూరి పావనీకృపాకర్

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 4 : ప్రతి ఒక్కరూ టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావనీకృపాకర్ అన్నారు. పట్టణంలోని విద్యానగర్‌లో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్షయ, బీపీ, షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, బెజగం ఫణి, బజూరి శ్రీనివాస్, డాక్టర్ శివప్రసాద్, సూపర్‌వైజర్ ఏకస్వామి, సుష్మ, వెంకట్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి : వీరస్వామి

బ్యాంకు పాస్ పుస్తకాలతో విద్యార్థులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 4 : విద్యార్థులు చదువుతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌బీఐ కోదాడ బ్రాంచ్ మేనేజర్ వీరస్వామి అన్నారు. పట్టణ పరిధిలోని కోమరబండ సమీపంలో గల తేజ విద్యాలయంలో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని 192 మంది విద్యార్థులకు జీరో అ